పల్లవి. కామధేనువు యితడు, కల్ప వృక్షము యితడు
కామిత వర ప్రద కిరణ చింతామణి యితడు. ||కామ||

అనుపల్లవి. వేల్పుల వేల్పులకు మూల కందము యితడు,
కలిమి, చెలిమి, బలిమి సమకూర్చు నితడు. ||కామ||

1. వేద వృక్షము యితడు, విశ్వ సృష్టికరుడు,
ఆది దేవుడు యితడు, అమృత రూపుడు,
ఆదిత్య తేజుడు, రవి, శశి నయనుడు,
మాధవుడు, కేశవుడు, మంగమ్మ విభుడు. ||కామ||

2. బ్రహ్మ బ్రహ్మ యితడు, భూత గణ పోషకుడు
సహన, శాంతి , ప్రేమ సంపూర్ణ రూపుడు,
మోహ నాశకుడు, మోహనాకారుడు
ఇహ పర వర దాత, వేంకటేశ్వరుడు. ||కామ||

3. పరమాణు రూపమున, ప్రభవించు నితడు,
సర్వ గోళములందు సమకూరు నితడు,
ఉర్వాది లోకముల వ్యాప్త పురుషుడు యితడు,
సర్వాంగ సుందరుడు, శ్రీ శ్రీనివాసుడు ||కామ||

4. పరిమళ భరిత పారిజాతము యితడు,
మారుతి, భక్త గణ మందార మితడు,
నేరి చాకల కొండ కుల దైవము యితడు,
వరములు వర్షించు తిరు వేంకటేశ్వరుడు. ||కామ||

**రమాకాంతరావు చాకలకొండ** **మంగళవారం, 05 నవంబర్ 2013**

Visit: http://ramakantha.com /
http://lordbalajisongs.com/